ಮಾರ್ಚ್/ಏಪ್ರಿಲ್ 2025 ರ ಪರೀಕ್ಷೆ-1

**MARCH/APRIL 2025 EXAMINATION-1**

**A**

**CCE RF/RR/PF/PR**

[ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 12
[ Total No. of Printed Pages : 12

[ ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 45
[ Total No. of Questions : 45

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L** **Code No. : 04-L**

# ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

# Subject : First Language — TELUGU

**(ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ / ಶಾಲಾ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ / ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / ಖಾಸಗಿ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ)**
**(Regular Fresh / Regular Repeater / Private Fresh / Private Repeater)**

ದಿನಾಂಕ : 21. 03. 2025 ] [ Date : 21. 03. 2025
ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10-00 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1-15 ರವರೆಗೆ ] [ Time : 10-00 A.M. to 1-15 P.M.
ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

**Cut here/ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ**

1. ఈ ప్రశ్నపత్రిక 45 ప్రశ్నలు కల్గియున్నది.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో ద్వారా సీల్ చేయబడినది. పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి మీ ప్రశ్నపత్రికయొక్క కుడివైపు పార్శ్వభాగాన్ని కత్తరించండి (బాణాన్ని అనుసరించి) ఎడమవైపు పార్శ్వభాగాన్ని కత్తరించరాదు. ప్రశ్నపత్రికలో పుటలు అన్నీ ఉన్నాయా అని పరీక్షించుకోండి.
3. ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.
6. మీకు ఇవ్వబడిన ప్రశ్నపత్రిక వర్షన్ మరియు మీ ప్రవేశపత్రములో ముద్రించబడిన ప్రశ్నపత్రిక వర్షన్ ఇవి రెండూ ఒకటే అని నిర్ధారించుకొనండి.

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

**TEAR HERE TO OPEN THE QUESTION PAPER**
ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

**Tear here**

**I.** **కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి :** **6 × 1 = 6**

1. మహోపకారం — ఇది ఈ సంధియగును

(ఎ) గుణ సంధి

(బి) సవర్ణదీర్ఘ సంధి

(సి) వృద్ధి సంధి

(డి) యణాదేశ సంధి

2. చదువు సంధ్యలు — ఇది ఈ సమాసమగును

(ఎ) ద్విగు సమాసం

(బి) తత్పురుష సమాసం

(సి) ద్వంద్వ సమాసం

(డి) కర్మధారయ సమాసం

3. వలనన్, కంటెన్, పట్టి, పట్టెన్ — ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయములు

(ఎ) ద్వితీయా విభక్తి

(బి) తృతీయా విభక్తి

(సి) చతుర్థీ విభక్తి

(డి) పంచమీ విభక్తి

4. ఆ, ఈ, ఏలను ఇలాపిలుస్తారు

(ఎ) గుణము

(బి) యణ్ణులు

(సి) త్రికములు

(డి) వృద్ధులు

5. పసుపు, నలుపు, మలుపు, తెలుపు – ఇందలి గుంపుకు చెందని పదం

(ఎ) పసుపు

(బి) నలుపు

(సి) తెలుపు

(డి) మలుపు

6. తనూజ – ఇది ఈ గణమగును

(ఎ) 'జ' గణం

(బి) 'న' గణం

(సి) 'భ' గణం

(డి) 'మ' గణం

**II. కింది వాటికి పద సంబంధాలను రాయండి :** **4 × 1 = 4**

7. నామవాచకం : పేర్లను తెలుపును :: క్రియ : ......................... .

8. సరసి : సరస్సు :: వేడుక : ......................... .

9. గౌరవం : గారవం :: పుణ్యం : ......................... .

10. ఉత్తమం × అధమం :: ధర్మం × ......................... .

**III. కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి :** **7 × 1 = 7**

11. బ్రహ్మపుత్రి ఎవరు ?

12. కుంతీదేవి ఎలాంటి పుత్రులను కన్నది ?

13. సర్వ సద్గుణాలలో శ్రేష్ఠమైనది ఏది ?

14. హాట్‌మేల్ అధినేత ఎవరు ?

15. ఎవరి మీద సమాజం ఆశలు నిలుపుకొన్నది ?

16. తల్లిదండ్రుల సేవకొరకు తన జీవితాన్నే అంకితం చేసిన వ్యక్తి ఎవరు ?

17. కన్నడంలో సామెతను ఏమంటారు ?

**IV. కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : 10 × 2 = 20**

18. ఏ, యే విషయాలలో మితవ్యయాన్ని పాటించాలి ?

19. స్వయం ఉపాధిలోని దశలెన్ని ? అవి ఏవి ?

20. ఉత్తరోత్తర బలీయాలేవి ?

21. అరిస్టాటిల్ దేనికి ప్రఖ్యాతి చెందాడు ?

22. వృద్ధ మాతాపితలున్న ఇల్లు ఎలా వర్ధిల్లుతోంది ?

23. తెనాలి రామలింగనికి గల కవితా లక్షణాలేమిటి ?

24. రామాయణానికి, ఆనెగొందికి సంబంధమేమి ?

25. ఇరులు ధరపై ఎలా కాలు మోపాయి ?

26. కర్ణుడు ఎలాంటి అనుభూతిని పొందాడు ?

27. కణ్వుడు ఎలాంటి తపస్వి ? ఆయన ఏ పాశాన్ని తెంచుకోలేక పోయాడు ?

**V. కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి : 2 × 3 = 6**

28. ఎఱ్ఱాప్రెగ్గడ

29. శ్రీదేవులపల్లి రామానుజరావు

**VI. కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము :** **1 × 3 = 3**

30. వారిజనేత్ర యేనిపుడు వచ్చుచునుండి యలౌకికాద్భుతా

**VII. కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి :** **1 × 3 = 3**

31. ఓ కృష్ణా! నీ కీర్తి హంస వలె ఆకాశగంగ యందు విహరించుచున్నది.

**VIII. కింది సామెతలలో ఒకదానిని వివరించండి :** **1 × 3 = 3**

32. అనువుగానిచోట అధికులమనరాదు.

*లేదా*

తప్పు లెన్నువారు తమ తప్పులెరుగరు.

**IX. కింది వానికి సందర్భములను వివరించండి :** **6 × 3 = 18**

33. పటుదుష్టభాషల వర్జింపవలదు.

34. మీరెల్ల నా చేతిలోని వార చెప్పనేల.

35. ఎటుల వన్నియ దెచ్చెదొ నాకు పుత్రికా.

36. పుట్టి బుద్ధి ఎరిగిన నాటి నుండి కలలు కనింది.

37. కంబారగారి విశిష్ట సాహితీ ప్రతిభను రూపొందించింది.

38. గుణములే పూజాస్థానములు ప్రభూ!

**X. కింది పద్యానికి సారాంశాన్ని రాయండి :** **1 × 4 = 4**

39. ఓహో, కృషీవల! ఓ కష్టజీవి
జీవాలు సంసృష్టిజెందు నీ కృషిని,
లోకాలు జీవించు నీ కష్టమందు
అన్నదాతవు నీవు అన్నమే నీవు!

**XI. కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి :** **1 × 4 = 4**

40. చదువది యెంత ................................................

..................................................................

..................................................................

................................ పుట్టగ నేర్చునటయ్య భాస్కరా!

*లేదా*

భూషలుగావు ..................................................

.................................................................

.................................................................

....................................... నశియించునన్నియున్.

**XII.** కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి : **2 × 4 = 8**

41. భీమున్ని చంపడానికి దుర్యోధనుడు చేసిన ప్రయత్నాలను వివరించండి.

*లేదా*

నాగలోకంలో భీమునికి కలిగిన సత్కార్యాన్ని వివరించండి.

42. 'వాత్సల్యం' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

*లేదా*

ఆవు తనదూడకు చెప్పిన హితవచనాలేవి ?

**XIII. కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి :**

**1 × 4 = 4 ( 2 + 2 )**

43. ఆధునికాంధ్ర కవులలో వాసికెక్కినవారు విశ్వనాథ సత్యనారాయణగారు. వీరు సంస్కృతాంధ్ర, ఆంగ్ల భాషలలో మంచి పండితుడు. ఆంధ్ర వాఙ్మయమున వీరు చేపట్టని ప్రక్రియ లేదు. ''రామాయణ కల్పవృక్షము'' రాసి మహాకవి అయ్యాడు. 'వేయి పడగలు' నవలను రాసి నవలాకారుడు అయ్యాడు. ముగ్గురు బిచ్చగాండ్రు రాసి కథకులయ్యారు. గేయ కవిత అయిన కిన్నెర సాని పాటలు రాశాడు. నాటక కర్తగా నర్తనశాల నాటకము గాక మిగిలిన నాటకములు కూడా రాశాడు. వీరు తెలుగులో తొలి సారిగా జ్ఞానపీఠ ప్రశస్తిని పొందిన తెలుగు కవి.

*ప్రశ్నలు :*

అ) విశ్వనాథ సత్యనారాయణ ఏ కావ్యాన్ని రాసి మహా కవి అయ్యాడు ?

ఆ) తెలుగులో తొలిసారిగా జ్ఞానపీఠ ప్రశస్థిని పొందినదెవరు ?

**XIV. కింది వానిలో *ఒకదానికి* లేఖ రాయండి :** **1 × 5 = 5**

44. మీ వీధిలో చెత్తకుండీలను ఏర్పాటు చేయమని కోరుతూ మున్సిపల్ శాఖాధికారిగారికి ఒక లేఖ వ్రాయుము.

*లేదా*

మీ పుట్టిన రోజుకు మిత్రున్ని ఆహ్వానిస్తూ లేఖ వ్రాయుము.

**XV.** కింది వానిలో *ఒకదానికి* **15** వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి : **1 × 5 = 5**

45. కంప్యూటర్

***లేదా***

విద్యార్థులు – క్రమశిక్షణ

DO NOT WRITE ANYTHING HERE